# దునియా యిసీకా నామ్

ట్రాన్సీను ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ దయాసాగర్ మూవీస్‌వారు అప్పటిదాకా నిర్మిస్తూవచ్చిన ప్రతిచిత్రం విజయం సాధించడంతో ఏకైక శత దినోత్సవ చిత్ర నిర్మాణసంస్థగా పత్రికా లోకంలో ప్రేక్షకలోకంలో గొప్ప ప్రభావం సంపాదించుకుంది. ఆ సంస్థకు మొన్న మొన్నటివరకూ ఆస్థాన దర్శకుడిగా పనిచేస్తూవచ్చిన ఈశ్వర్రావ్ టాప్ డైరెక్టర్ల జాబితాలోకి చేరిపోయారు. అయితే సంగతి ఎవరికైనా కానివ్వండి, ఈసారి విడుదలైన తాజా చిత్రానికి మాత్రం డైరక్షన్ ఫొటోగ్రఫీ రెంటినీ నెరపగల సవ్యసాచిగా పేరుంటే గుర్తింపు లేని వెంకట్రావును చేరదీసి దయాసాగర్ మూవీస్ నిర్మాత ముకుందార్రావును ఉరఫ్ ముకుంద్ పేరుతో చడి చప్పుడూలేకుండా దర్శకుడిగామార్చి చిత్రాన్ని బజార్న పడేశారు ఆ సంస్థ అంతస్తుకు తగ్గ చిత్రం కాంరెతుకుని రన్ అవుతోంది. చిత్రానికి ఐదోవారం ప్రకటనవచ్చిన నాలుగురోజులకి ప్రొడ్యూసర్ - డైరెక్టర్ ముకుందార్రావు సంస్థ మాజీ దర్శకుడు ఈశ్వర్రావు అనుకోకుండా ఓ బార్‌లో కలుసుకున్నారు ఎవరికివారు 'ఎదుటివాడు నన్ను చూడలేదు' అన్న నమ్మకంతో చీకటిలో చాలా సేపటివరకూ సీలింగ్ కేసి, కౌంటర్ కేసి చూపులు మరల్చుకుంటూ వుండిపోయారు.

"హలో, ఈశ్వర్రావు! .... కులాసానా....!" అంటూ తప్పనిసరిగా పలకరించేడు ముకుందార్రావు కళ్లు కప్పేసుకుని మరి కూర్చోలేక మరోకమెంట ఈశ్వర్రావు తన్ని గమనించాడేమోనన్న అనుమానంతో మరి కుర్చీ పట్టలేక.

"విశేషంగా వున్నాను తమరిదయవల్ల!...." అంటూ అప్పుడే ఖాళీ అయిన ముకుందార్రావు కెదురుగావున్న కుర్చీలో కూలబడ్డాడు.

ఆ సమాధానంలో చెప్పలేని వ్యంగ్యమే తోచింది ముకుందార్రావుకు మొత్తం మీద 'దెబ్బకొట్టాడ'నుకున్నాడు.

## ఎన్. వి. యస్. చలపతి

"బావు, మీ లేటెస్ట్ రిలీజ్ ఎలా పోతున్నది?" అన్నారు తిరిగి ఈశ్వర్రావు ప్రసంగంమారుస్తూ.

"సాటిస్‌ఫాక్టరీగానే పేచేస్తున్నది. అయినా ఏం లాభం. టాక్సులు మింగేయడమేగా ఏ మాట కామాట చెప్పుకోవాలి. యాక్షన్‌స్పాటులో సదా వెంకట్రావు చాలా యాక్టివ్‌గా కెమెరా హ్యాండిల్ చేశాడు. జనం మహాదండిగా పోతున్నారు!...."


"ఎవరంటీ వెంకట్రావే?!.... ఆ పీపాలరాయుడే!...." మాటల్లో పూర్తి చెయ్యకుండానే విరగబడి నవ్వారు.

ముకుందార్రావుకి ఈశ్వర్రావు అంతు పట్టలేదు.

"ఆ లోఫర్‌గాడెక్కడ దొరికాడండీ బాబూ పీపాలకు పీపాలు నాటు సారా తాగేసి మరీ పెట్రోలు మీదికొచ్చి ప్రొడ్యూసర్లని ఏడ్పించుకు తినేవాడు కదండీ ...."

"వ్హాట్. వెంకట్రావు తాగుతాడా?" అంగారు పడిపోయారు ముకుందార్రావు వికటాని దుర్వార్తేదో చెవినబడ్డ వాడిలా.

"యింకా ఎక్కడున్నారండీ మీరు, వాడామధ్య బాటిల్‌ని డబ్బులివ్వమంటూ ఓ ప్రొడ్యూసరెంబడిపడి యివ్వక పోయేసరికి చొక్కాపట్టుకుని బూతులు



...నా గందరగోళంచేసి....అదంతా పేపర్ పార్పుతేండి ఆ దెబ్బకోగదండి బుకింగ్‌లు లేకుండాపోయింది !....".

"అవ్వే. అలా కప్పదతండి. చాలా మర్యాదస్తులా వర్క్‌లోకూడా చాలా సిన్సియర్‌గా వుంటాడు...." అన్నాడు ముకుందార్రావు కొత్తవిషయం కనుక్కొని విస్తారణకురాలేని మేధావిలా కళ్ళు చికిలిస్తూ.

"బాగుంది. మళ్ళీ రెండు బుకింగ్‌లు తగులేకాని రేగడు ! మీ యిష్టం. ఏ అర్ధరాత్రివేళో పారా కాసులకోసం కొంపమీదపడి తలుపులు బాదేయగలడు !"

"మీరు చెప్పాక అందాకా రానిపోనా. ఎంత అర్ధపుంటేమాత్రం క్యారెక్టరు లేకపోయాక !....యిలాంటి ప్లాట్‌ఫారం జనంచేరి పీల్లు వరుపుతీసి పారేస్తున్నారు....ఛీ !....ఛీ !" తనయింటి గౌరవమేదో మంటగలిసిపోతున్నట్లు అల్లాడిపోయాడు.

"వద్లెండి, వాడి సంగతి వదిలెయ్యండి .... అన్నట్లు మీరేం తీసుకుంటారు ,...." అన్నాడు తిరిగి చుట్టూ వున్న టేబిల్స్‌మీద ఖాళీఅవుతున్న గ్లాసుల్ని, బాటిల్స్‌ని చూస్తు నాలిక చప్పరించలేక.

"వెధవది, ఎంతయినా స్కాచ్‌ని అలవాటుపడ్డ ప్రాణంకదా !...."

ఆ తర్వాతిమాటలు ఆగిపోయాయి. గ్లాసులు ఖాళీఅయ్యాయి.

• • •

"ఎంతయివ్వాలి ?"

"పదిహేను."

"దారుణం."

"నిజమే !"

"బాగా సంపాదించగలవు !...."

"మీలాంటి వాళ్ళున్నంతవరకు"

"కాను...."

"మరి ! ...."

"చిత్తు ! పే జాణతనం."

"అలవాటైపోయింది."

త్వరపడండి ఆలసించిన ఆశాభంగం

స్టీల్ హౌస్

ఏలూర్ రోడ్ సెంటర్ విజయవాడ-2

ప్రొప్రయిటర్ : త్రిపురనేని తిరుమలరావు

ఫోన్ : 74893

మా స్కీములో మీరు సభ్యులుగా చేరారా ?

వెంటనే చేరండి ! !

విలువైన వస్తువులను బహుమతిగా పొందండి

మావద్ద అధునాతనమైన వస్తువులు అనగా ప్రెషర్ కుక్కర్, విస్ ప్రెస్సో కాఫీ ఫిల్టర్ ఇంల్క వె... మరియు ప్రజంటేషన్ ఆర్టికల్స్‌ను స్కీమ్‌ద్వారా పొందవచ్చును.

వైట్స్

రిపబ్లిక్ డే సందర్భంగా మా శుభాకాంక్షలు

ఎలక్ట్రికల్ డ్రై క్లీనర్స్

ఉలెన్, సిల్క్, టెర్లిన్, టెరికాటన్ దుస్తులు ఆధునికపద్ధతులతో మేలిరకం పనితనంతో సకాలమునకు అందజేయబడును.

బ్రాంచీలు : లక్ష్మీటాకీసు ఎదుట (H O) ఫోన్ : 73354
సామారంగం చౌక్ 74369
విజయాటాకీసు సెంటర్
సత్యనారాయణపురం.

వర్క్‌షాపు : సత్యనారాయణపురం, విజయవాడ. ఫోను: 73350

"అనవస్యం అన్వేషణంగానే..."

"మాటల తర్వాత, క్షేమవుతోంది...."

రెండు క్షణాల తర్వాత ఓరగా తీసి వున్న తలికను దగ్గరగా పెట్టి కొయ్య గొళ్ళెం బిగించినప్పుడు

"మవ్వెందుకే వృత్తిలో ! దిగేవు ?"

"నా పత్యమలో యిది రెండువందల తొంభోసారి"

"ఏమి ?"

"మంచమెక్కి మరీవేసే ఈ ప్రశ్న వినడం !"

"గడుసుదానివే !"

"గతపాల్పన జీవితానికి మిగిలిం దదొక్కటే"

"ఊహూ!....జవాబు దాటేస్తున్నావు మరి ...."

"మీకూ జవాబుకావాలా ?...."

"నేను కథలురాస్తాను"

"అయితే అసలు చెప్పను."

"ప్లీజ్ !...."

"కథ చెప్పమంటారా, నిజం చెప్ప మంటారా....!"

క్షణంసేపు మౌనం.

"కథ నేనురాసుకుంటాను. నిజం చెప్పు."

"అయితే పచ్చినిజం, కావాలనే గడుపుతున్నా నీ జీవితం"

"అబద్ధం చెప్తున్నావు...."

"కథకోసమయితే అదే చెప్పే దాన్ని !...."

"మరి నీ ఈ కష్టాలకు...."

"కథల్లో చెప్పేది, సినిమాల్లో చూపించేది ఏమీలేదు !"

"ప్లీజ్ .... దీపావళి పోటీకి రాస్తున్నాను....మరో వదిలిస్తాను!...."

"బహుమతుల కథలకు, ఎవార్డ్ సినిమాలకు దయచేసి మమ్మల్ని వుపయోగించుకోవద్దు. తప్పయినా, తప్పుకోలేని ఈ జీవితం మాకు తృప్తిగానే వుంది. సానుభూతి సంస్కరణ పేరుతో మమ్మల్ని బాధించకండి. కావాలంటే


రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

ఫోన్ : 74016

ఆనందం ఆహ్లాదం కలిగించే

రుచికరమైన చల్లని పానీయాలకు

బాదం, ద్రాక్షా, ఆరంజి, ఐస్‌క్రీంలకు మా ప్రత్యేకత

కవీంద్ర కూల్ డ్రింక్స్

ఏలూరురోడ్డు సెంటర్

విజయవాడ - 2



టెలిగ్రామ్ : "స్పిన్‌మిల్"    రిజిష్టర్డు ఆఫీసు : శ్రీనివాస

టెలిఫోన్స్ : 7551 - 75722    పోస్టుబాక్సు నెం : 378

విజయం స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

కోవెలమూడివారివీధి :: సూర్యారావుపేట

విజయవాడ - 2

ఫ్యాక్టరీ : గంగూరు P.O. కృష్ణాజిల్లా

టెలిఫోన్స్ : 83-31 మరియు 83-48

శ్రేష్టమైన నూలు ఉత్పత్తిదారులు

నెం. 30, 40, 60, 80 రు నూలు దొరుకును.

1962 లో స్థాపించబడి 1967 లో ఉత్పత్తి ప్రారంభించబడినది.

15046 కదుళ్ళతో పనిచేయుచున్నది.

డివిడెండు 12% చొ॥న యివ్వబడుచున్నది.

పాపాయిక్కి ప్రాణులకు సంబంధించి లక్షల వస్తువులున్నాయి. కళ్ళు తెరిచి వాటిని చూడండి. బహుమతి రాకపోయినా ప్రయోజనం సిద్ధిస్తుంది!...."

మరి రెండు నిమిషాలకు గొళ్ళెం విడివడ్డ తలుపు విసురుగా వెనక్కి వెళ్ళింది.

"దొంగముండ!....పదిహేనుకాసేపి పక్కిల్లాదూరడానికి కారణాలే లేవంటుంది, లంజలకు కూడా డైలాగులు .... దానెమ్మ .... (ఆ పైన రచయితలం అందుకోలేని పదజాలం)

• • •

"........మాష్టారు దసరా మామూలు ఇవ్వమంటున్నారు." అంటూ అప్పుడే అరవడాకిరీ చేనొచ్చి తిరిగా ఆరుబయట మలకమంచంలో ఒళ్ళువాల్చిన తాలూకా ఫీసు బంట్రోతు అప్పలనరసయ్య మంచానికి దగ్గరగా చేరాడు నారాయణ.

"కొంపకి రావడం ఆలస్యం తగులుకుంటారు. యింతకీ ఎంతేదవ్వాలోయ్ ....?" అన్నాడు ఒక్కసారి బద్ధకంగా ఆవులించి మెటికలు విరుచుకుంటూ.

"ఐదురూపాయలియ్యాలని చెప్పారు"

"ఐదురూపాయలే! ఏం బోయ్. మరీ అడ్డగోలుగా వుందే....!!"

"ఏమో మరి, అందరూయిస్తున్నారు. యీసారి పిల్లల్ని యిక్కకు తీసుకురారట ......" అన్నాడు నారాయణ సందేహ నివృత్తి చేస్తున్నవాడిలా.

"పెద్దిపల్లెంది. ఏదో ఓ కుంటిసాకు. అందర్నీ యియ్యనీ...."

"నేనూ కిష్టాయితప్ప అంతా యిచ్చేవాళ్ళు. లేపట్లోగా యివ్వకపోతే పరీక్ష పాసు చెయ్యరట....." అన్నాడు దిక్కుమొగం వేసుకుని,

"సర్లే, తప్పేదేముంది! .... చూడు, ఒక్కవన్న యింటికెళ్ళి పుగాక్కాడొకటి పట్రా.....వెయ్యి రూపాయలు సంపాదించే ఆఫీసరునుంచి సంతరూపాయలు తెచ్చుకునే బంట్రోతువరకూ అందరికీ ముడుపులే!.... దేశం ఎప్పటికి బాగుపడుతుందోకానీ......" అంటూ అప్పలనరసయ్య వాలిపోయాడు ఆ రోజు సైతం పొదగ కాలూకు గుడ్డసంచి తెరిచి పొవలా కాను కొడుకుచేతి కందించి.

• • •

"సమస్తే!" సోఫాలో కూర్చొని ఆ రోజు దినపత్రిక తిరగేస్తున్న వేణుగోపాల్రావ్ సవ్వడికి తలెత్తి చూశాడు. కస్తూర్బా మహిళా సమాజం తాలూకు సరళాదేవి, శ్రీలక్ష్మి, వైదేహి, పంకజం అరుణ కుమారి వగైరా వగైరా.

"ఏమిటి విశేషం!...." అంటూ చిరునవ్వుతో పలుకరించాడు ఎదురుగా వున్న సోఫాలో వాళ్ళని కూర్చుండజేసి

"విశేషమే వుంది!....! సుజాతగారింట్లో లేరా!...." అంటూ శ్రీలక్ష్మి సంభాషణ వుపక్రమించింది.

"వాళ్ళ ఫ్రెండెవరో మద్రాసునుంచి వస్తున్నదని రిసీవ్ చేసుకోడానికి స్టేషన్ కెళ్ళింది. యింతకీ విశేషమేంటో నేనూ వినొచ్చా!...."

"మరేంలేదండీ. రేపు యిండిపెండెన్స్ డే సందర్భంగా సిసీ ఆర్టిస్ట్ కోమలి గార్ని సన్మానిద్దామనుకుంటున్నాం! మరి మీరుకూడా ఓచేయి వేస్తారని......" సుజాత లేకపోవటం అదనుగా భావించి అసలు విషయం బయట పెట్టింది సరళాదేవి.

"ఓ.కె. తప్పకుండా! .... సుజాత వచ్చేదాకా.... జస్ట్ ట్వెంటీమినిట్స్ వెయిట్ చేస్తారా!...."

"లేదండీ తన్ని మళ్ళా కలుస్తామని చెప్పండి. యింకా చాలామందిని మీట్ కావాలి....!" అన్నది వైదేహి రశీదు బుక్ తెరచి వేణుగోపాల్రావ్ చేతికందిస్తూ.

"ఆల్ రైట్! ........" రశీదు బుక్ అందుకుని పెన్ తెరిచాడు.

"మంచిదోయ్!...." అన్నది పంకజం తిరిగి వైదేహి చేతికి వేణుగోపాల్రావ్ అందించిన రశీదు బుక్ లోకి చూస్తూ.

"థాంక్స్!.... వెళ్ళొస్తామండీ! .... సుజాతను అడిగామని చెప్పండి!....."

అనుకున్నపని కావడంతో మహిళామణులు వెళ్ళిపోయారు మరో అరగంట తర్వాత .... ....

"ఏం ఒక్కదానివే వచ్చేసావ్!...." అన్నాడు పైప్ అంటించుకుంటూ వేణుగోపాల్రావ్.

"ఈ బండికి రాలేదు ..... మెయిల్ కేమైనా వస్తుందేమో!...." అన్నది సుజాత స్లిప్పర్లు విడుస్తూ.

బసీ.....సరే కానీ మీ మహిళా మండలి వాళ్ళొచ్చి ప్రోగ్రామ్ అంటూ మాటవరసకు చెప్పరే [illegible] పుటికలే! "

గాడ్రెజ్ బీరువా నిలువుటద్దం ముందు నిలబడి టర్కీటవల్ తో ముఖం తుడుచుకుంటున్న సుజాతకు మరి ఏవీ లేకుండానే జరిగిన విషయం అర్థమయింది.

"ఊ!...వాళ్ళదగ్గరగానే మీరిప్పుడా తన్నమాట.... !" అన్నది సోఫాలో కూర్చుంటూ

అదేమిటోయ్ సెక్రటరిగారి మొగుణ్ణి ఆమాత్రం గౌరవించుకోకపోతే ఎలా!."

"యింకా నయం సెక్రటరీలు కూడా దా[illegible]షన్స్ [illegible] పై.. [illegible]వన్నీ మీకర్థం కావులెండి! .... మరోసారి .... నాకు తెలియదని తప్పించుకోండి! .... ...."

సుజాత వేణుగోపాల్రావ్ కు అర్థం కాలేదు చాలాసేపటివరకూ.

• • •

నిజానికి ఈ నాలుగు ఈ నాలుగు ముచ్చట్లతోనే కథ అయిపోలేదు. చెప్పేవివి, చెప్పకుంటున్నవి, చెప్పుకోలేనివి యింకా ఎన్నో వున్నాయి. మరి యిదిలోకం!.... కాదు! .... కాదు ఇదీలోకం! ★

---

**వైద్యుని సమర్థన**

రోగిభార్య:– అమావాస్య గడవాలి, గడ్డుఅంటిరి తమరు అరపంద యిప్పుడే తరలించ మంటున్నారు?

భిషఙ్మణి:– ఇప్పుడైతే వైద్యకట్నం! అప్పుడైతే వైతరణీ గోదానం.

....పుచ్చా పూర్ణానందం

---